ప్రకాశం జిల్లా తేది: 03.11.2022

కనిగిరి సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

సర్కిల్ పరిధిలో ముఖ్యమైన కేసులపై ఆరా... పలు రికార్డులు పరిశీలన

నేర నియంత్రణలో మహిళా పోలీసులను మమేకం చేస్తూ నూతన పోలీసింగ్ విధానం: జిల్లా ఎస్పీ గారు

వీక్లీ టాస్కులను సమర్థవంతంగా నిర్వహించే మహిళా పోలీసులకు పెరఫామెన్స్ పాయింట్స్ కేటాయిస్తూ తగిన గుర్తింపు: జిల్లా ఎస్పీ గారు

వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ గారు కనిగిరి సర్కిల్ కార్యాలయము సందర్శించారు. కనిగిరి, హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్లు మరియు సర్కిల్ కార్యాలయ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదైన మర్డర్, రాబరీ, పోక్సో, రేప్ మరియు ఇతర గ్రేవ్ పెండింగ్ కేసుల్లో దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది, పురోగతి మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. సర్కిల్ కార్యాలయములో పెండింగ్ కేసులను, క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీలు మరియు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.

దర్యాప్తులో ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యతకు సాంకేతిక పరిజ్ఞానము జోడించి నిందితులను పట్టుకోవాలని, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని, సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లో వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని, అక్రమ మద్యం మరియు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విజిబుల్/ఫ్రెండ్లీ పోలిసింగ్ అమలుపరచాలని, దొంగతనలు నివారణ కొరకు పాత నేరస్తుల యొక్క కదలికలపై నిఘా ఉంచాలని, మహిళా పోలీసులకు మంచి ఇంపుట్స్ తెలియచేస్తూ, వారు ఇచ్చిన సమాచారాన్ని తరచు విశ్లేషిస్తూ వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

రౌడీ షీటర్స్, సివిల్ తగాదాలు మరియు ఇతర విషయాలపై పోలీసు అధికారులు మరియు గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులతో ఎస్పీ గారు సమావేశం నిర్వహించారు. మహిళా పోలీసులు గ్రామాలలో సివిల్ వివాదాలు, భూతగాదాలు/వివాదాలు, రాజకీయ గొడవలు, కుటుంబ తగాదాలు, పాత కక్షలు, ఆర్థిక వివాదాలను గుర్తిస్తూ వాటిని నియంత్రించాలని, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను, నేర

ప్రవృత్తి, చెడునడత ఉన్న వ్యక్తులను, పాత ముద్దాయిలను గుర్తించాలని, అసాంఘిక/చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నాటుసారా తయారీ, గృహహింస, బాల్య వివాహాలు మొదలైన వాటిపై సమాచారం అధికారులకు తెలియపరచాలని, మహిళలపై జరిగే నేరాలు, వేధింపులు గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తూ మహిళలు, చిన్నారుల రక్షణ ధ్యేయంగా బాగా పని చేయాలని సూచించారు.

నేర నియంత్రణలో మహిళా పోలీసులను మరింత భాగస్వామి చేస్తూ కొత్త విధానానికి నాంది పలుకుతున్నామని అన్నారు. పోలీస్ అధికారులు కేటాయించే వీక్లీ టాస్కులను సమర్ధవంతంగా పూర్తి చేసి గూగుల్ ఫార్మ్స్ లో వివరంగా పొందుపరిస్తే అధికారులు వాటిని వెరిఫై చేసి ఆయా టాస్క్ లను బట్టి 1-10 వరకు పాయింట్స్ కేటాయించడం జరుగుతుందని, తద్వారా తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో సివిల్ /భూ వివాదాలు మరియు ఇతర విషయాల పైన సుమారు 700 రకాల ఇష్యూస్ గుర్తించి వాటిపై చర్యలు తీసుకుంటూ క్రిమినల్ నేరాలు తగ్గిస్తున్నామని, గ్రామ సచివాలయ పరిధిలోని డొమెస్టిక్ వైలెన్స్, భార్యాభర్త గొడవలు మరియు ఇతర విషయాలపై మహిళా పోలీసులు తగు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని, వాటిపైన ప్రత్యేకంగా సోమవారం రివ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ ను నియంత్రించుటకు ప్రత్యేక సిబ్బందిని నియమిస్తామని, రోడ్ యాక్సిడెంట్ ప్రమాదాలు నివారణ కొరకు జిల్లాలో ప్రతి శనివారం నో యాక్సిడెంట్ నిర్వహించటం వలన రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, కళాశాలలు పాఠశాలలో వద్ద మహిళా పోలీసులతో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మీద కూడా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

జిల్లా ఎస్పీ గారు ముందుగా నూతన కనిగిరి సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటుకు క్వార్టర్స్ మరియు ఇతర ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు గారు, దర్శి DSP నారాయణ స్వామి రెడ్డి, DSB DSP బి.మరియాదాసు, కనిగిరి సిఐ బి.పాపారావు, కొండేపి సిఐ యం.శ్రీనివాసరావు, పామూరు సిఐ కె.శ్రీనివాసరావు, సర్కిల్ ఎస్సైలు డి.ప్రసాద్, కృష్ణపావని, నాగేశ్వరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


PRAKASAM POLICE
కనిగిరి సర్కిల్ ఆఫీస్
PRAKASAM
POLICE
KANIGIRI CIRCLE OFFICE
సత్యమేవ జయతే


PRAKASAM POLICE
కనిగిరి సర్కిల్ ఆఫీస్
PRAKASAM
POLICE
KANIGIRI CIRCLE OFFICE


PRAKASAM POLICE
KANIGIRI CIRCLE OFFICE


PRAKASAM POLICE
హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్
సత్యమేవ జయతే






PRAKASAM POLICE
Review on
Rowdy sheets
Civil Disputes
with
Mahila
సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్

